నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 28 జనవరి 2026 | పేజీలు 8



- ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్
- చివరి సీట్లో కూర్చుని శిక్షణ తరగతులు విన్న సీఎం చంద్రబాబునాయుడు
- నాయకుల మాటలు శ్రద్ధగా విని వర్క్‌షాప్ విధానాన్ని పరిశీలన

# అధినేతే కార్యకర్త

సూర్యప్రతినిధి, ఒంగోలు

టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వర్క్‌షాప్ జరుగుతున్న గదుల్లోకి స్వయంగా వెళ్లిన చంద్రబాబు ఎలాంటి ప్రత్యేక హంగులు లేకుండా చివరి సీట్లో కూర్చుని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ కమిటీ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ తరగతికి సీఎం హాజరయ్యారు. నాయకులు చెప్పిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా వింటూ, వర్క్‌షాప్ జరుగుతున్న విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. మంగళవారం ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేశ్ ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లో పాల్గొన్న అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిక్షణా కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, టీడీపీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్‌మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్‌షాప్‌లో విస్తృతంగా చర్చించారు. అలాగే కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి అంశాలు కూడా శిక్షణలో భాగమయ్యాయి. ప్రతి పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు కలిపి 1050 మంది ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం పార్టీ విధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ ఆలోచనలపై నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలను వివరించడంతో పాటు 'కార్యకర్తే అధినేత' అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. సామాన్య కార్యకర్తలా చంద్రబాబు ఒదిగిపోయిన తీరు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉందని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



> "నాలుగోసారి ముఖ్యమంత్రి అయినా పదవికి కాదు, పార్టీకి ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వానికి మరోసారి నిదర్శన మిచ్చారు సీఎం చంద్రబాబు. ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో సామాన్య కార్యకర్తలా పాల్గొని శిక్షణ తరగతులు విన్నతీరు కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది."



## మాజీ మంత్రి అనగాని భగవంతరావు
# ప్రజాప్రస్థానం స్ఫూర్తిదాయకం

### శత జయంతి వేడుకల పుస్తకావిష్కరణలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: మా పెదనాన్న మాజీ మంత్రి స్వర్గీయ అనగాని భగవంతరావు నీతి నిజాయితీతో అవినీతికి తావు లేకుండా రాజకీయాలు చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి అనగాని భగవంతరావు శత జయంతి వేడుకలను

మిగతా 6లో





## తెలుగుదేశానికి కార్యకర్తలే
# అసలైన బలం

### పార్టీ బలోపేతానికి పటిష్టమైన వ్యవస్థ అవసరం
### యువగళం ఏపి రాజకీయాల్లో గేమ్ ఛేంజర్
### తెదేపా పార్లమెంట్ కమిటీ శిక్షణ తరగతుల్లో ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి ప్రాణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ శిక్షణా తరగతుల కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం

మిగతా 6లో

# ఇకపై కాలువల్లో డ్రోన్ల ద్వారా ఫాగింగ్

### రెండ్రోజులకోసారి పోతురాజు, నల్లకాల్వల్లో నిర్వహణ
### దోమల నివారణకు అన్ని రకాల చర్యలు: ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని అన్ని పెద్ద మురుగు కాల్వ ల్లో డ్రోన్‌ల సాయంతో దోమల నివారణ కోసం ఫాగింగ్‌కు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. పోతురాజు కాలువలో ఫాగింగ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. నగరంలోని అతిపెద్ద మురుగు కాల్వలుగా ఉన్న పోతురాజుకాలువ, నల్లకాలువ ద్వారా వచ్చే దోమల కారణంగా పరిసర కాలనీల ప్రజలు, నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోమల నివారణలో భాగంగా ఇకమీదట ప్రతి

మిగతా 6లో

# చీరాలలో దొంగల భీభత్సం

## ◆ కత్తులతో బెదిరించి 8 సవర్ల బంగారం అపహరణ



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో దొంగలు భీభత్సం సృష్టించారు. స్థానిక హౌసింగ్ కాలనీలోని ఓ ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని దుండగులు కత్తులతో బెదిరిస్తూ భయానక వాతావరణం నెలకొల్పారు. ఇంటి యజమాని రామాంజనేయులు అతని సోదరి నెల్లూరు కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట లక్ష్మీ కుమారి,అలాగే మరో సోదరి పై దొంగలు దాడికి పాల్పడ్డారు.దాడి సమయంలో ఇంట్లో ఉన్న వారిని తీవ్రంగా బెదిరించి ఇంట్లో ఉన్న సుమారు 8 సవర్ల బంగారు ఆభరణాలనుదొంగలు అపహరించు కుపోయారు. ఈ ఘటనతో కాలనీలో భయాం దోళనలు నెలకొన్నాయి.ఘటనపై చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో భాదితులు ఫిర్యాదు చేశారు. దీనితో కేసు నమోదు చేసుకున్న వన్‌టౌన్ సీఐ సుబ్బారావు దర్యాప్తు వేగవంతం చేశారు.సంఘటనా స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లను పంపించి ఆధారాలు సేకరిస్తున్నామని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నలుగురు అనుమానితులు మరణాయుధాలతో సంచరిస్తున్న దృశ్యాలు రికార్డైనట్లు వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని,నేరాల నియంత్రణకు ప్రజల అప్రమత్తత తప్పనిసరిఅని అన్నారు. ప్రతి ఇంటి ముందు, కాలనీల ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు, సందిగ్ధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనిస్పష్టం చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపిస్తే ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ప్రజలు సహకరిస్తేనే ఇలాంటి నేరాలకు కట్టడి సాధ్యమవుతుందని సీఐ సుబ్బారావు తెలిపారు.



## అగ్నిప్రమాద బాధితులకు కూటమి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన సాయన నరసింహారావు కుటుంబంకు ప్రభుత్వం తరపున 20 కేజీలు బియ్యం, కూటమి నాయకుల తరపున 10 వేలు నగదును అందజేసిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, గ్రామపార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక

కర్లపాలెం, మేజర్‌న్యూస్: 3 ఏ బాపట్ల జిల్లా వాలీబాల్ జట్టును ఎంపిక చేసినట్లు 3 ఏ వాలీబాల్ ఏపీ సెక్రెటరీ మల్లెల శామ్యూల్ తెలిపారు. 3 ఏ సైడ్ వాలీ బాల్ బాపట్ల , పల్నాడు ,గుంటూరు జిల్లాల స్థాయి సీనియర్స్ ఎంపికలు కర్లపాలెం పి కె ఆర్ జూనియర్ కళాశాలలోని అక్స్ పార్డ అకాడమీ నందు మంగళవారం నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 5, 6 తేదీలలో చీరాలలోని ఫ్రైడ్ ఇంటర్నెషనల్ స్కూల్ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.వీరశేఖర్, కోటా వెంకటేశ్వర్లు, బి. సుబ్బారెడ్డి ఉదయ కుమార్ నిర్వహించారు‘ ఈ పోటీలలో బాలురు 8, బాలికలు 8 మందిని ఎంపిక చేయడం జరిగిందిని తెలియజేశారు.

## నేడు అన్నదానం సేవా కార్యక్రమాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద బుధవారం పేదలకు అన్నదానం మరియు 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ జరుగుతుందని దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు అందరూ,దేవస్థానం కమిటీ,మహిళా కమిటీ సభ్యులు, ఆడిటర్ గారి బంధువులు పాల్గొనాలని ఆయన కోరారు. ఆడిటర్ స్వర్గీయ మానెపల్లి నరసింహారావు గారి మామగారైన పాలకుర్తి సీతారామయ్య 32 వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె మానెపల్లి లక్ష్మీ సరోజిని ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలను దేవస్థానం కమిటీ నిర్వహిస్తున్నదని సాయిబాబా పేర్కొన్నారు.



## పాయింట్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్

కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలంలోని అడుసు మల్లీ గ్రామం వద్దగల మండల స్థాయి నిలువ కేంద్రం ఎం ఎల్ ఎస్ పాయింట్ ను కారంచేడు ఎమ్మార్వో నాగరాజు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బియ్యం నిత్యవసర సరుకుల నిల్వలను మరియు రికార్డులను పరిశీలించారు. నిలువ కేంద్రంలో నాణ్యత మరియు స్టాక్ లభ్యతను పరిశీలించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్ఐ జగదీష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగులకు అయిదు రోజుల పని అమలు చేయాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రేపల్లెలో నిరసన సమ్మెకు సిఐటియు మద్దతు వారానికి 5 రోజుల పని అమలుచేయాలనే కోర్కె న్యాయమైనదని రేపల్లె బ్రాంచ్ స్థానిక కార్యదర్శి రంజిత్ కుమార్, విజయ్ కుమార్ స్వామి,గురుప్రసాద్ సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్. మణిలాల్ అన్నారు. మంగళవారం బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమీపంగా పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఉద్యోగుల నిరసన తెలిపారు ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఐక్యంగా సమ్మెలో పాల్గొనడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావచ్చు రిజర్వ్ బ్యాంకు ఎల్ ఐసి,ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వారానికి 5 రోజుల పని ఎప్పటి నుండో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటి వరకు అమలు చేయకపోవడం పక్షపాతం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంతకుముందు ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా ఐదు రోజులు బ్యాంకింగ్ 10 గంటలు ఉండేలాగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ సమ్మెలో రేపల్లె పట్టణం పరిధిలో ఎస్బిఐ వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా క్యాట్ ఒలంపియాడ్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో అద్దంకి పట్టణం లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. 52 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపారు. పాఠశాల ఆవరణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. 52 మంది విద్యార్థులలో 8 మంది నగదు బహుమతిని అందుకున్నారు. వారిలో 6 వ తరగతి అరవపల్లి యశ్వంత్ సాయి, వింజమూరి వేద వర్ధన్, 7 వ తరగతి గోరంట్ల హురేందర్, జ్ఞాన కార్తీకేయ, 8వ తరగతి కామేపల్లి గౌతమ్ బాబు, తోట వెంకటసాయి ప్రణీత, ఇలపావులూరి కృష్ణ సంజిత్, 9 వ తరగతి గార్లపాటి సత్య జయదీప్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవేంద్ర బాబు చేతుల మీదుగా చెక్కులు,మరియు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను అందజేసి వారికి అభినందనలు తెలిపారు. మిగిలిన విద్యార్థులలో 32 మందికి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్, 13 మందికి మెరిట్ సర్టిఫికెట్టు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏజి.ఎం అంజయ్య, ఆర్.ఐ అనీల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్స్ పాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సిబ్యాచ్ ఇంచార్జ్ గిరి బాబు, తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

## పుల్లలచెరువు సమీపంలో రోడ్డు ప్రమాదం






పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర సమీపంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గారపెంట గ్రామానికి చెందిన తాటి సాంబయ్య, తాటి బయన్నలు బైక్‌పై పుల్లలచెరువుకు వస్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం గారపెంట నుంచి పుల్లలచెరువు వైపు వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అతివేగం వల్ల అదుపుతప్పి ఒక్కసారిగా కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న సాంబయ్య, బయన్నలు ఇద్దరూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోవంతో వారికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన యువకులను వెంటనే యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. అతివేగం ప్రాణసంకటమని, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్‌గా సందిరెడ్డి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని “హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్“ రాష్ట్ర కోఆర్డినేటర్ గా అద్దంకి కి చెందిన సందిరెడ్డి కొండలరావును నియమిస్తూ ట్రస్టు చైర్మన్ దాసరి శ్రీనివాసులు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. హిందూ ధర్మ వ్యాప్తి కొరకు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పలు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు సేవలు అందించేందుకుగాను ఈ నియామకం జరిగింది. కొండలరావు గత 30 సంవత్సరములుగా జర్నలిస్టుగా సేవలందిస్తూ ప్రస్తుతం గుండ్లకమ్మ మాసపత్రిక ఎడిటర్ గా ఉన్నారు. కాకానిపాలెం లోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణ కమిటీ సభ్యులుగా కూడా పనిచేశారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా కొండలరావు ప్రకాశం జిల్లాలోని పుణ్యక్షేత్రాలు గురించి, తిరుమల తిరుపతి దేవస్థానం గురించి, సింగరకొండ క్షేత్ర వైభవం పేరుతో పలు ఆధ్యాత్మిక పుస్తకాలను ప్రచురిం చారు. తనను స్టేట్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసులుకు కొండలరావు కృతజ్ఞతలు తెలిపారు. కొండలరావు నియామకం పట్ల పలువురు జర్నలిస్టులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు డి.ఎన్.టి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి సాంబయ్య నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌వలి అభినందించారు. దాతల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మరింతగా రాణిస్తారని మస్తావలి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంకొల్లు మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, కొణికి సొసైటి అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, ఇంకొల్లు పట్టణ పార్టీ అధ్యక్షులు వలేరు మార్కు, పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ శైలజ, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, వార్డు సభ్యులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కోటికి ఉత్తమ సేవా పురస్కారం

పొదిలి, మేజర్‌న్యూస్: దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పొదిలి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోటి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. నిన్న మార్కాపురంలో అత్యంత వైభవంగా జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు ఈ అవార్డు మరింత స్ఫూర్తినిస్తుందని ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు.

## తమ న్యాయమైన కోరికలు తీర్చాలని సర్వేయర్ల డిమాండ్



కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో సచివాలయాలలో పనిచేస్తున్న సర్వేయర్లు తమకు కూడా రూల్ ఆఫ్ పే అమలు చేయాలని 32 వేల రూపాయల జీతం ఇవ్వాలని ఇతర సచివాలయ ఉద్యోగుల వలె ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి రూల్ ఆఫ్ పే అమలు చేయాలని సచివాలయ సర్వేయర్లు కూడా కనీసం ఐటిఐ లేదా బీటెక్ కనీస విద్యార్హతగా జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ జీవి సుబ్బారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. రీ సర్వేలో పాల్గొంటున్న సర్వేయర్లకు టెక్నికల్ అలవెన్స్ లాప్టాప్ లు రోవర్లు ఇతర స్టేషనరీ సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు కోరారు సచివాలయ ఉద్యోగులను ఇతర శాఖలకు బదిలీ చేసే క్రమంలో 4722 మంది సర్వేయర్లను కూడా ఇతర శాఖలకు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు. ఇమ్మానుయేల్ అనుదీప్ శేఖర్ ప్రవళిక శివశంకర్ ఆనందులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఏల్చూరు విద్యార్థి ఆత్మహత్య



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన కూరాకుల బాలకోటి రెడ్డి నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యార్థి బాల కోటిరెడ్డి నాలుగు నెలల క్రితం హెర్నియా ఆపరేషన్ చేయించుకున్నట్లు కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని తల్లి హైమావతి ఆరోపిస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ మరియు జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని దశదిశలా చాటారు. సైన్స్ ఫెయిర్ మరియు క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి చెక్క ధర్మతేజ దక్షిణ భారతదేశ స్థాయి నేషనల్ సైన్స్ ఫెయిర్ నందు పాల్గొని, తన ప్రతిభతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. అదేవిధంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎం.వి. సుదర్శన్ ప్రథమ స్థానాన్ని సాధించి సత్తా చాటారు. విజేతలను ప్రోత్సహిస్తూ మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి ఈ బహుమతులను ప్రధానం చేయగా, ప్రథమ స్థానం సాధించిన సుదర్శన్ కు రూ.5,000లు, ద్వితీయ స్థానం సాధించిన ధర్మతేజకు రూ.2,000ల నగదును కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విధ్యోన్నతి ప్రతిభా పరీక్షలో చందలూరు విద్యార్థుల ప్రతిభ




పంగులూరు, మేజర్ న్యూస్: విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ప్రతిభా పరీక్షలో చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్లు సాధించడం గొప్ప విషయమని పంగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.స్వరూప రాణి అన్నారు. ప్రతిభ పరీక్షలో మంచి ప్రతిభ కనపరిచి ఒక్కొక్కరు రెండు సంవత్సరాలకు రూ.20వేల నగదు బహుమతి స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులు కట్టా వంశీకృష్ణ, చందలూరి రిషిక్ మారుతి, ఉప్పుమాగులూరి వెంకట గీతా చరణ్ ల అభినందన కార్యక్రమం మంగళవారం పాఠశాలలో జరిగింది. ఈ సభలో ఎంపీడీవో స్వరూప రాణి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటినుంచి చక్కగా చదువుకొని ప్రతిభా పరీక్షల్లో తమ ప్రతిభను చూపాలని అన్నారు. చందలూరు హైస్కూల్లో మొదటి నుండి విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తూ ఉపాధ్యాయుల ప్రోత్సహిస్తున్నారని ఆమె చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ మాట్లాడుతూ, మండలంలో వచ్చిన ఐదు గురు విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు తమ పాఠశాలకు చెందిన వారికి కావడం ఆనందంగా ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులు యాక్షన్ ప్లాన్ ను ఉపయోగించుకొని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చందలూరు గ్రామపంచాయతీ సెక్రటరీ కళ్యాణి, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలోత్సవాలను జయప్రదం చేయండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 7 మరియు 8వ తేదీలలో ఒంగోలులోని పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే తృతీయ బాలోత్సవాలను జయప్రదం చేయాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్.బి జవహర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాల ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది పార్థసారథి మాట్లాడుతూ బాలోత్సవాలను విజయవంతం చేయాలని, అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా బాల ఉత్సవాల వాల్ పోస్టర్లను డాక్టర్ బి జవహర్, డాక్టర్ వేణుగోపాల్, చలవాది పార్థసారథి, జెవివి రాష్ట్ర నాయకులు కే.సుబ్రమణ్యాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు కే సుబ్రహ్మణ్య చారి,జెవివి జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలవాది రమేష్, ఎస్ కే సిలార్, బి ఆంజనేయులు, వీరారెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రోజా రావు, చలువాది శ్రీను, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు మన్నం శ్రీను, మండల నాయకులు జనార్దన్ రావు, గుద్దంటి వెంకటేశ్వర్లు, నాగార్జున, పిరమేష్, ఏడుకొండలు, ముప్పూరి వెంకటేశ్వర్లు, ప్రసాదు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏ.మారుతిరావును మంగళవారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రోళ్ళ శీను కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ మారుతి రావుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వారి పవిత్ర ప్రసాదాన్ని, 2026 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి పనుల గురించి వారు కమిషనర్‌తో క్లుప్తంగా చర్చించారు. నూతన కమిషనర్ సారథ్యంలో పట్టణం పరిశుభ్రంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్డబ్ల్యూఎస్ ఈఈకు ఉత్తమ సేవా అవార్డు



పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం తరపున పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా పొదిలి ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సురేష్‌బాబు తన విభాగంలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి సురేష్ బాబుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగుపరచడంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిన చొరవను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సురేష్ బాబుకు తోటి అధికారులు, సిబ్బంది మరియు పొదిలి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభి నందనలు తెలియజేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకే ఈగుర్తింపు లభించిందని వారు కొనియాడారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మికులు, ఆశావర్కర్లు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12వ తేదిన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని గిద్దలూరు మున్సిపాలిటీలోన మున్సిపల్ కార్మికులు, గిద్దలూరు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి, కోటగడ్డ యుపిహెచ్ డా.సూర్యప్రకాష్‌కి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యం.మురళీ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అంజలి ,రాజమణి, శైలజ, విజయ, కళ్యాణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రవి, ఐ.చంటయ్య, ఈ. పాపయ్య, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలి




పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పంగులూరు మండల తాసిల్దార్ పీ.సింగారావుకు మండలంలోని గ్రామ సర్వేయర్లు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వేయర్లు మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను, గ్రామ సర్వేయర్ల ప్రమోషన్లు, పే స్కేల్స్, సేవా భద్రత అంశాలను పరిష్కరించాలని కోరారు. గత ఐదు సంవత్సరాల నుండి పై స్థాయి నుండి మండల స్థాయి సర్వేయర్ వరకు ప్రమోషన్లు వస్తున్నాయి గాని, గ్రామ సర్వేయర్లు, మండల డిప్యూటీ సర్వేలకు , స్పెషల్ గ్రేడ్ సర్వేయర్లకు, గ్రేడ్ 2, గ్రేడ్ 1, ఎటువంటి ప్రమోషన్లు రాలేదని, వెంటనే ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు చిన్నకోటిరెడ్డి, సంపత్‌కుమార్, రవిబాబు, ప్రసన్న బాబు, రామకృష్ణ, అనంతరెడ్డి, బ్లెస్సి దీపిక, సుధాకర్, నజ్మా,రూతు, అంకమ నాయుడు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పని చేయండి: కలెక్టర్



యద్దనపూడి, మేజర్‌న్యూస్:బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పనిచేసి, ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. యద్దనపూడి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్తిగా దెబ్బ తిన్న ఫర్నిచర్ ను మూడు గదులలో నిరుపయోగంగా ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు స్లాబ్ పెచ్చులు ఊడడం, పనికిరాని వస్తువులు, చెత్త ఆయా గదులలో ఉండడం, కనీసం వెలగకపోవడంపై నిలదీశారు. మీ ఇంటిని ఇలానే ఉంచుకుంటారా,.. ఇంత నిర్లిప్తంగా ఉంటే ప్రజలకు ఎలా సేవలందిస్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జనరేటర్ ఉండి మరమ్మతులు చేసుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యాలయంలో ఉద్యోగుల కేటాయింపు హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సీటు వద్దకు వెళ్లి ఎవరెవరు ఏ పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వెబ్ ల్యాండింగ్ ద్వారా భూముల విభజన, యజమానుల పేర్ల మార్పులను ఆయన పరిశీలించారు. వెబ్ ల్యాండ్ లో వచ్చిన అర్జీల పరిశీలన, పరిష్కారంపై కలెక్టర్ ఆరా తీశారు. రికార్డుల గదిని తెరిపించి దస్త్రాలను పరిశీలించారు. ఐ విఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వ్యతిరేకత 60శాతం, సంతృప్తి స్థాయి 40శాతం మాత్రమే ఉండడంపై ఆరా తీశారు. ఆర్ ఓ ఆర్ అడంగల్ సేవల్లో బాపట్ల జిల్లాలో చివరగా ఉందని కలెక్టర్ అన్నారు. గడిచిన నెలలో ఆన్ లైన్ ద్వారా నమోదైన అర్జీని పరిశీలించారు. సర్వేనెంబర్ 243లోని 11.50 ఎకరాల భూమి విభజన చేయాలని నమోదైన దరఖాస్తును పరిశీలించారు. వెబ్ ల్యాండ్ లో 1,055,1,056 కింద ఉన్న సదర్ భూమికి విచారణ జరిపిన దస్త్రాలను బయటికి తీసి విచారించారు. భూమిని క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, దరఖాస్తుదారుని సంప్రదించకుండా, విచారణ చేయకుండా ఎలా వెబ్ ల్యాండ్ లో ఎక్కించారని నిరదీశారు. తహసిల్దార్, ఉప తహసిల్దార్, ఆర్ ఐ లు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా ఎలా సంతకాలు చేశారని ప్రశ్నించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న జ్యోతి క్షేత్ర పరిశీలన చేయకపోవడంపై మందలించారు. ఐ వి ఆర్ ఎస్ లో ఎన్ని ప్రశ్నలు ఉంటాయో కూడా తెలియకుండా ఎలా పనిచేస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విఆర్ఓ కోటేశ్వరరావు నిబంధనల ప్రకారం సంతకాలు చేయకపోవడంపై ఫోన్ ద్వారా మాట్లాడారు. నిర్లిప్తంగా పనిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వెంటనే సంబంధిత దరఖాస్తుదారుడైన ఆ భూమి యజమాని యద్దనపూడి మండలం యద్దన్నపూడి గ్రామానికి చెందిన యడ్లపల్లి వీరాంజనేయులుతో ఫోన్ లోనే కలెక్టర్ మాట్లాడారు. ఈ పనికి ఎంత ఖర్చు అయ్యింది, ఎక్కడ దరఖాస్తు చేసుకున్నారు. ఎవరిని సంప్రదించారంటూ ఆరా తీశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజుల్లో మీ విధులపట్ల అవగాహన పొంది, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనలను అనుసరించి నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.

# తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన పోలీసు వారసులు

**సూర్యప్రతినిధి, బాపట్ల**



జాతీయ స్థాయిలో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ పట్టణంలోని ఎస్ఎమ్ఎస్ ఇండోర్ స్టేడియంలో జనవరి 18 నుండి 23వ తేదీ వరకు నిర్వహించిన ఇండియా తైక్వాండో థర్డ్ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ 202526 పోటీలలో బాపట్ల జిల్లాలో ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు కుమార్తె రంజయు లోచన్, కుమారుడు నిక్షిప్త విజయ్ మెడల్స్ సాధించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ చిన్నారులు తమ తండ్రి విజయ్ బాబుతో కలిసి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ చిన్నారులను అభినందించి, సాధించిన పతకాలను అందజేశారు. గత సంవత్సరం డిసెంబర్ 27, 28 తేదీలలో గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ ఏపీ స్టేట్ కిడ్స్ అండ్ ఫెడరేషన్ కప్2025 లో ఇరువురు గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలోనే ఎక్కువ సమయం గడపాల్సి ఉంటుందని, కుటుంబానికి ప్రత్యేకంగా సమయం కేటాయించే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అయినప్పటికీ విధి నిర్వహణలో బిజీగా ఉన్నా తన పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించిన కానిస్టేబుల్ విజయ్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కుటుంబాల్లోని పిల్లలు చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన క్రీడల్లో రాణించడం ఎంతో ఆనందదాయకమన్నారు. తైక్వాండో వంటి ఆత్మరక్షణ క్రీడల్లో రంజయు లోచన్, నిక్షిప్త విజయ్ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరు, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి మంచి గుర్తింపు పొంది జిల్లాకు, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు, చిన్నారులు రంజయు లోచన్, నిక్షిప్త విజయ్, చిన్నారులకు కోచ్ గా వ్యవహరించిన ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కు కోసం మా భూములు ఇవ్వం





మార్టూరు, మేజర్‌న్యూస్: పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం తమ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని మార్టూరు మండలం నాగరాజు పల్లి గ్రామ తండావాసులు అధికారులకు స్పష్టం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. తండా రెవిన్యూ పరిధిలోని 445,453, 476 సర్వే నెంబర్ల లోని 89.61 ఎకరాల విస్తీర్ణంలోని కొండ పోరంబోకు భూమిలో తండాకు చెందిన 91 మంది రైతులకు గత ప్రభుత్వ హయాంలో అప్పటి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. వాస్తవానికి ఈ భూమిని సదరు రైతులు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న క్రమంలో గత ప్రభుత్వాలు పట్టాలు, పాసుపుస్తకాలు పంపిణీ చేయడంతో వారికి భూమిపై శాశ్వత హక్కు ఏర్పడింది. ఈ క్రమంలో ఈ భూమిలో ఏ.పి. ఐ. ఐ. సి వారి ఆధ్వర్యంలో ఎం. ఎస్. ఎం. ఈ పార్కు నిర్మాణం చేపట్టడానికి అనువుగా ఉంటుందని గతవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు మండల రెవెన్యూ అధికారులు ఈ భూమిని చూపించడం జరిగింది. ఈ క్రమంలో తండావాసులు 20 మంది ఇటీవల బాపట్లలో జిల్లా కలెక్టర్ ను కలిసి పార్కు నిర్మాణం కొరకు తమ భూములు ఇవ్వబోమని చెప్పారు. అందుకు స్పందనగా కలెక్టర్ బలవంతపు భూసేకరణ జరుపబోమని అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినప్పుడు మీ అభిప్రాయాలు చెప్పుకోవచ్చు అని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం ఏ.పి. ఐ. ఐ.సి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. ఎస్. ఫణి,ఆర్. డి. ఓ. గ్లోరియా, తాసిల్దార్ ప్రశాంతి సిబ్బందితో కలిసి తండాలో గ్రామసభ నిర్వహించారు నిర్వహించి రైతుల అభిప్రాయాలను అడిగారు. పట్టాలు పొందిన రైతులంతా ఏక కంఠంతో తమ భూములలో పార్కు నిర్మాణం తమకు ఇష్టం లేదని భూములు ఇవ్వబోమని గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు పాస్ పుస్తకాల వలన బ్యాంకు లోన్లు సంక్షేమ పథకాలు పొందగలుగుతున్నామని తమ కడుపు మీద కొట్టవద్దని తెగేసి చెప్పారు. తండా పరిధిలోని సర్వేనెంబర్ 475లో గల 53 ఎకరాల భూమిలో మీకు పట్టాలు కొత్తగా ఇస్తామని ఈ భూమిని పార్కు నిర్మాణం కొరకు వదిలివేయాలని అధికారులు అడిగారు. ఆ భూమిని పది సంవత్సరాల క్రితమే పార్కు ఏర్పాటు కోసం అధికారులు ప్రతిపాదించగా ఇప్పుడు మీరు వచ్చి కొత్తగా మా భూమిలో పార్కు నిర్మాణం చేస్తామని చెప్పటం ఏమిటని పార్కు నిర్మాణం అక్కడే చేపట్టుకోవచ్చు కదా అని అధికారులను రైతుల ప్రశ్నించారు. ఒక దశలో అధికారులు రైతులు తమ పట్టా, పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ జిరాక్స్ కార్డులను రెవెన్యూ సిబ్బందికి ఇవ్వవలసిందిగా చెప్పడంతో ఎట్టి పరిస్థితులలో అవి ఇవ్వబోమని రైతులు తెలిపారు. ఈ మేరకు రైతులు అధికారులకు అర్జీ సైతం ఇచ్చారు. చేసేదేమీ లేక అధికారులు తిరుగు ప్రయాణమయి వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఆర్.ఐ.అశోక్,వి.ఆర్.ఓ రత్నరాజు, గ్రామ సర్వేయర్ రమేష్, రైతులు రమావత్ శ్రీను నాయక్, కెళావత్ గోవింద నాయక్, భక్య రాజా నాయక్, తండావాసులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి అంకురార్పణం


బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవానికి అంకురార్పణ. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం మంగళవారం నుండి అంకురార్పణ ప్రారంభించి ఐదు రోజులపాటు నిత్య కళ్యాణం మహోత్సవం జరుగుతుందని అలాగే 31 తేదీన సాయంత్రం శాంతి హోమం ఫిబ్రవరి ఒకటో తేదీన సాయంత్రం గరుడోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.



## బాబు జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయులు

### - ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానాయకుడు బాబు జగజీవన్ రామ్ చిరస్మరణీయులని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.మండలంలోని వెల్లటూరు ఉత్తర దళితవాడలో బాబు జగన్ జీవన్ రామ్ కాంశ్య విగ్రహంను ఎమ్మెల్యే ఆనందబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూ,బాబు జగజీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం,దళితుల అభ్యున్నతికి చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు



గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమన్నారు.విగ్రహా ఆవిష్కరణ అనంతరం నాయకులు పూలమాలలు సమర్పించి మహానాయకుడికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,కొల్లూరు మాజీ ఎంపీపీ డాక్టర్ కనకాల మధుసూధన ప్రసాద్,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, వేములపల్లి జగన్నాథరావు, దళితవాడ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీన మండల సర్వసభ్య సమావేశం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల అధ్యక్షతన కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సంబంధిత ఆయా శాఖ అధికారులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

# అభివృద్ధి పనులను ఎంపిడివోలు నిత్యం పర్యవేక్షించాలి

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించడంలో ఎంపిడివోలే తనకు కళ్ళు, చెవులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చెప్పారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన దిశా నిర్ధేశం చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం ప్రకాశం భవనం నుండి జేసి గోపాల కృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలస్థాయి అధికారులు వారంలో కనీసం మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి చేపట్టిన పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపిడివోలే నోడల్ ఆఫీసర్లు అని ఆయన అన్నారు. ఆర్ధిక సంవత్సరం ముగిసేలా నిధులను పూర్తి స్థాయిలో వినియోగించడంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలి. ఉగాది రోజున గృహ ప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినందున లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న 'వన్ ఆఫీసర్ - వన్ ఇన్స్టిట్యూట్' కార్యక్రమంలో అధికారులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి అన్నీ బాలికల పాఠశాలలు, హాస్టళ్ళల్లో మరగు దొడ్లు నిర్మాణం, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని ఆదేవించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో బి. చిన ఓబులేసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సెల్‌ఫోన్‌కు దూరం పెడితే చదువుకు చేరువ

## చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

## జడ్పీ బాయ్స్ హైస్కూలు వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ, చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 52వ వార్షికోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కందుల జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్ల మాయలో పడి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు వీలైనంత వరకు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, ఒకవేళ వాడాల్సి వస్తే అది కేవలం జ్ఞాన సముపార్జనకు, చదువుకు మాత్రమే పరిమితం కావాలని హితవు పలికారు. మార్కాపురం నూతన జిల్లాగా ఆవిర్భవించిన నేపథ్యంలో రాబోయే రోజుల్లో స్థానికంగానే అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే విద్యార్థుల్లో భరోసా నింపారు. ఈ అవకాశాలను అందుకోవాలంటే కష్టపడి చదివి, పోటీ ప్రపంచంలో నెగ్గాలని సూచించారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. వివిధ క్రీడా మరియు విద్యా పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించి, ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అరించాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతను మేల్కొల్పిన 'యువగళం'

## పాదయాత్ర మూడేళ్ల పూర్తిపై నారాలోకేష్‌కు అభినందనలు

## దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు నేల దద్దరిల్లేలా ఈ దశాబ్దపు అద్భుత ఘట్టం నారా లోకేష్ యువగళం పాదయాత్రని, నియంత పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు లోకేష్ సాహసోపేతంగా యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రజా వ్యతిరేకంగా యువతను ఉద్యమ మార్గంలో నిలబెట్టిన యువగళం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖామంత్రి నారా లోకేష్‌కి గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన, పేద, మహిళలు, యువకులు, రైతులు వారి కష్టాలను కన్నీళ్లను తెలుసుకుంటూ లోకేష్ పాదయాత్ర సాగిందన్నారు. రైతుల ఆవేదనను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్లిన ఉద్యమమే యువగళమని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర ద్వారానే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు బట్టబయల య్యాయని , అదే ఉద్యమం 2024 ఎన్నికల్లో ప్రజల తీర్పుకు పునాది వేసిందని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో కీలక మంత్రిగా బాధ్యతలు చేపట్టి, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగల కల్పన లక్ష్యంగా నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రానికి భవిష్యత్తును ఇస్తున్నాయని తెలిపారు. యువత ఆశలు, ప్రజల నమ్మకమే బలంగా ముందుకు సాగుతున్న నారా లోకేష్ నాయకత్వంలో యువగళం స్ఫూర్తి మరింత విస్తరించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి ఆకాంక్షించారు.

# 29న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి

## బ్రోచర్‌ను ఆవిష్కరించిన పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుల బ్రోచర్‌ను పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. అక్కినేని వర్ధంతి వేడులను విజయవంతం చేయవల్సిందిగా కోరారు. ఈ ఆవిష్కరణలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు, అక్కినేని కళా పరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య, అక్కినేని కళా పరిషత్ ఉపాధ్యక్షులు తొట్టెంపూడి కృపారావు పాల్గొన్నారు.

# ఎస్సీకాలనీలో సిసి రోడ్లను, సైడ్ డ్రైనేజీలు పరిశీలించిన ఎమ్మెల్యే





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పల పాడు గ్రామం ఎస్సీ కాలనీ ముందు గల మెయిన్ రోడ్డు , కాలనీల యందు సిమెంట్ రోడ్డులు, కాలువలు నిర్మాణానికి యంజిఎన్ఆర్ జియస్ కింద కోటి 50లక్షల రూపాయలతో కేటాయించిన పనులను పరిశీలించ అధికా రులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చి త్వరగా పనులను పూర్తిచేయవల్సిందిగా ఆదేశించారు. రోడ్లకు అడ్డంగా ఎలక్ట్రికల్ స్థంభాలను, కాలనీలో ఉన్న విద్యుత్ తీగలను సరిచేయ వల్సిందిగా విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ కృష్ణమోహన్, ఎలక్ట్రికల్ డిఇఇ హరిబాబు, ఎంపిడిఓ రవి, తహసీల్దార్ ప్రవీణ్, ఎఇఇ, జెఇఇ, ఏపిఓ, మండల అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోన అనంతవరం గ్రామ సర్పంచ్ యు.శివరామరాజు చెక్ పవర్ రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతవరం గ్రామ సర్పంచ్ శివరామరాజు గత మూడు సంవత్సరాలుగా పంచాయతీలో తీర్మానాలు లేకుండా పనులు చేయకుండా నిధులు దుర్వినియోగం చేసినట్లు ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కర్ జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదు చేయగా అధికారులు స్పందించి సర్పంచ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించారు. దీనికి సంజాయిషీ ఇవ్వవల్సిందిగా సర్పంచ్ శివరామరాజుని జిల్లా పంచాయతీ అధికారులు వివరణ కోరగా సర్పంచ్ ఇచ్చిన వివరణ సంతృప్తిగా లేనందున మొత్తం రూ.25,19,896లు అవినీతి జరిగినట్టు రుజువు కావడంతో సర్పంచ్ శివరామరాజు చెక్‌పవర్‌ను మూడు నెలల పాటు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# అన్నా క్యాంటీన్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు – ఒంగోలులో అన్నా క్యాంటీన్ పరిశీలన



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: పేదవారు బోజనంచేసే అన్నా క్యాంటీన్లను, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అన్నీ రకాల చర్యలు తీసుకోవాలని ఒంగోలు నగరపాలక సంస్థ సిబ్బందిని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఒబులేసు ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంగోలులోని కొత్తపట్నం బస్టాండ్‌లో ఉన్న అన్నా క్యాంటీన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా అన్నా క్యాంటీన్‌లో బోజనం చేసేందుకు వచ్చిన వారితో డిఆర్‌ఓ మాట్లాడారు. మీరు ఏం పనిచేస్తుంటారు...? బోజనం ఎలా ఉన్నది..? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ ఆవరణలో పారిశుధ్యం సక్రమంగా ఉండాలని, ప్లేట్లను వేడినీళ్లలో శుభ్రం చేయించడం, ఆహారాన్ని నాణ్యంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని,



ఎలాంటి ఫిర్యాదులు రాకూడాదని కార్పొరేషన్ కమిషనర్‌కు డిఆర్‌ఓ సూచించారు. అనంతరం క్యాంటీన్‌లో ఆయన స్వయంగా భోజనం చేశారు. భోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పామూరు వైన్‌షాపుల్లో దోపిడీ

## బాటిల్‌పై రూ.20లు అదనపు వసూళ్లు
## ప్రతిరోజు వేలాది రూపాయల అక్రమార్జన
## తనిఖీలు లేకపోవడంతో పెరిగిన దందా
## తెలిసినా పట్టించుకోని సంబంధిత ఎక్సైజ్ అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరులో వైన్ షాపుల దోపిడి బహిరంగంగానే కొనసాగుతోంది. వైన్ షాపుల నిర్వాహకులు బాటిల్‌పై రూ. 20లు వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బులు గుంజుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్ణయించిన ధరలకు మించి అదనపు వసూళ్లు చేస్తూ సామాన్య ప్రజల జేబులపై భారం తీవ్రమవుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి వైన్ షాప్ వద్ద ధరల వివరాలను రేటు పట్టీల రూపంలో స్పష్టంగా ప్రదర్శిం చాల్సి ఉండగా మండల పరిధిలోని షాపుల్లో అవి కనిపించకపోవడం గమనార్హం. రేటు పట్టీలు లేకపోవడాన్ని అవకాశంగా మలచుకున్న నిర్వాహకులు ఒకే రేటు అన్న పేరుతో ప్రతి బాటిల్‌పై రూ. 20లు అదనంగా వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ధరలపై వినియోగదారులు ప్రశ్నిస్తే ఇక్కడ ఇదే రేటు కావాలంటే తీసుకో లేదంటే వద్దు అనే ధోరణిలో మాట్లాడుతున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారుల మౌనంపై అసంతృప్తి నెలకొంది.



# అంతర్జాతీయ సదస్సులో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధనా ప్రతిభ

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ సదస్సులో తమ పరిశోధనా పత్రాన్ని ప్రజెంట్ చేసి కళాశాలకు గౌరవం తెచ్చారు. మోటావర్స్ 5.0సుస్థిర తయారీపై నిర్వహించిన ఈ సదస్సును ఒడిశా రాష్ట్రం గునుపూర్‌లోని గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించింది. విద్యార్థులు సమర్పించిన పరిశోధనా పత్రం మెషిన్ లెర్నింగ్ ఆధారిత లోడ్ డిప్లెక్షన్ విశ్లేషణ– సింప్లీ సపోర్టెడ్ బీమ్‌పై లీనియర్ రిగ్రెషన్ వినియోగం అనే అంశంపై ఉంది. ఈ పరిశోధనా పత్ర రూపకల్పనలో ఎస్.ఆయేషా సిద్ధికా, బి.ఉషారాణి మెకానికల్‌ఇంజనీరింగ్ విభాగానికి చెందినవారు కాగా కె.అమృత, జి.మోజస్ కృపాకర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరిశోధనకు కళాశాల ఆర్ అండ్ బి విభాగం అధ్యాపకులు డా.ఎం.లక్ష్మణ్‌రావు, డా.కె.సింగయ్య, కె.కోటయ్య మార్గదర్శకత్వం వహించారు. కరస్పాండెంట్ డా.కె.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన ప్రదర్శించడం గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

# రాజకీయ వ్యాఖ్యాత కృష్ణమూర్తికి జర్నలిస్టుల నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిష్పక్ష రాజకీయ వ్యాఖ్యలకు నిదర్శనంగా నిలిచిన అరుదైన రాజకీయ వ్యాఖ్యాత దాసు కృష్ణమూర్తి అని పలు వురు జర్నలిస్టులు పేర్కొ న్నారు. ఇటీవల మరణించిన ప్రముఖ పాత్రికేయుడు దాసు కృష్ణమూర్తి సంస్మరణ సభ కార్యక్రమం డెమోక్రటిక్ జర్నలిస్టు ఫోరం ఆధ్వకంమంలో ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. జర్నలిస్టులో కృష్ణమూర్తి ప్రయణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అసలైన బలం

**మొదటి పేజీ తరువాయి** కావాలంటే జిల్లా స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్టీకి ఒక సైన్యాధిపతి లాంటి వాడని పేర్కొంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యే ఉండాలని, ప్రజల సమస్యలే మన అజెండాగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవన స్థితిగతులను గణనీయంగా మారుస్తున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలన కారణంగా సరైన రహదారులు, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నాటి ప్రభుత్వాల తప్పిదాల వల్లే నేడు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. పరిపాలనా దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆ సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ పనితీరు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు. యువ నాయకుడిగా ఆధునిక ఆలోచనలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువగళం పాద యాత్రకు నేటితో మూడేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. 2023 జనవరి 27న కుప్పం నియోజకవర్గంలోని వరదరాజస్వామి సన్నిధిలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సి పాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు కొనసా గిందని తెలిపారు. సోషల్ మీడియా, ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని సూచించిన ఎమ్మెల్యే, 2029 ఎన్ని కలను లక్ష్యంగా పెట్టు కొని ప్రతి బూత్‌ను బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహా పలువురు పార్టీ నేతలు, జిల్లా అధ్య క్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అనగాని భగవంతరావు ప్రజాప్రస్థానం స్ఫూర్తిదాయకం







**మొదటి పేజీ తరువాయి** స్థానిక ఏబిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యావేత్త పేరం జయశీల రావు రచించిన ప్రజల మనిషి అనగాని భగవంత రావు పుస్తకాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల మనిషి తీర ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన మాజీ మంత్రి అనగాని భగవంతరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. గుంటూరు జిల్లాలోని ఒక మారుమూల నియోజకవర్గంలోని ఒక బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఒక సాధారణ యువకుడిగా ప్రజా జీవితంలోకి దూసుకువచ్చి, ఓ న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా, ఎదిగిన అనగాని భగవంతరావు ప్రజా ప్రస్థానం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. నీలం సంజీవ రెడ్డి నుంచి పీవీ నరసింహారావు వరకు ముగ్గురు ముఖ్య మంత్రుల మంత్రివర్గాల్లో కీలక శాఖలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించిన మంత్రిగా పాలనలో తనదైన ముద్ర వేసారని వివరించారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజలకు విశేష సేవలందించి నిజమైన ప్రజల మనిషిగా పేరుగాంచిన అనగాని భగవంతరావు ప్రజా ప్రస్థానం గురించి కళ్లకు కట్టి నట్లు వర్ణించిన పుస్తక రచయిత పేరం జయశీలరావుకు ధన్యవాదములు తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లా డుతూ ప్రజాసేవకు అనగాని భగవంతరావు తన జీవితాన్ని త్యాగం చేశారని అలాంటి మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరు చదివి దానిని పాటించడం ద్వారా సమాజాభివృద్ధికి ఎంతగానో తోడ్పడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనగాని భగవంతరావు కుటుంబ సభ్యులు అనగాని శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనగాని భగవంతరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వల్లో డ్రోన్ల ద్వారా ఫాగింగ్



**మొదటి పేజీ తరువాయి** రెండురోజులకోసారి డ్రోన్‌ల ద్వారా పోతురాజు కాలువ, నల్లకాలువలో ఫాగింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అందుకు గాను 15 పెద్ద కాలువలు గుర్తించి వాటిల్లో కూడా డ్రోన్‌ల ద్వారానే ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఇళ్ల నుంచి వచ్చిన చెత్త, ఇతర వ్యర్థాలను పోతురాజుకాలువ, ఇతర మురుగు కాల్వల్లో డంప్ చేయవద్దని కోరారు. ఇంటివద్దకు చెత్త సేకరణ బండి వచ్చినప్పుడు మాత్రమే చెత్త బుట్టలను కార్మికులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మలేరియా అధికారి మధుసూదన్, కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య, ఇన్స్‌పెక్టర్ షేక్ బాబ్జీ, పలువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పని చేయాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మీ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి మంగళవారం రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబరు ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, పట్టదారు పాసు పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారఱు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేలా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రెవెన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ఓఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పని చేయాలని పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థినులకు పరీక్షా సామగ్రి అందచేసిన కృష్ణకిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యకు పెద్ద పీట వేస్తూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా పూలమాలలు, శాలువాలు వద్దు , విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులే ముద్దు అని ఇచ్చిన పిలుపుతో నూతన సంవత్సర వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి పరీక్షల అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర సామాగ్రి అందచేశారు. అలాగే 9వ తరగతి విద్యార్థినీలకు నోటు పుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదివి రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నాగభూషణ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాములు వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, బిల్లా రమేష్, లొక్కు రమేష్, పట్టణ టిడిపి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## అధికారులను సన్మానించిన ఎఎంసి చైర్మన్

దర్శి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులను దర్శి ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు ఘనంగా సన్మానించారు. ఎఎంసి పద్మ శేఖర్ డిఈఓ రత్నాకర్ విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సెక్రటరీ పద్మ శేఖర్, డిఈఓ శ్రీకాంత్ రెడ్డిలను ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు మొమోంటోను అందచేసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కర్యాక్రమంలో ఎఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో ఘనంగా వీడ్కోలు, వార్షికోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఫంక్షన్‌తో పాటు వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు. మార్చిలో జరగనున్న పదవ తర గతి పబ్లిక్ పరీక్షలకు ఈ పాఠశాల నుంచి మొత్తం 146 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు, మార్గద ర్శకత అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని విజ యవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సరోజిని ధన్యవాదాలు తెలిపారు.

## గ్రావెల్ లారీలు అడ్డుకున్న గ్రామస్తులు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: అనంతవరం గ్రామంలో హెవీ లోడ్ తో వెళ్తున్న గ్రావెల్ లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు,తాతపూడి, సురవరపల్లి, అనంతవరం, మీదగా తిమ్మరాజుపాలెం వెళుతున్న లారీలు మా ఇల్లు మధ్యగ వెళ్లడం వలన ఇళ్లల్లో ఉన్న సామానులు కింద పడుతున్నాయని, గోడలు దెబ్బతింటున్నాయని, చిన్నపిల్లలు రోడ్లమీద తిరుగుతా ఉంటారు ప్రమాదం అని ఎన్ని సార్లు చెప్పిన వినకపోవటంతో ఆగ్రహించిన గ్రామస్తులు లారీలను నిలిపివేసి నిరసనకు దిగారు. దీంతో లారీ డ్రైవర్లు మరో వైపుకు తీసుకువెళ్ళారు.

## ఉత్తమ రెవెన్యూ సేవలకు ఘన సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: మండల రెవిన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు మండల తహసీల్దార్ రామ చంద్రుని వాసుదేవరావు, ఆర్ఐ శ్రీరామ్ అజయ్‌కుమార్‌లను మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కనిగిరి ఎయంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పట్టు వస్త్రాలతో అధికారులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా స్థాయిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల ప్రజలకు విభిన్న సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు తహసీల్దార్ వాసుదేవరావు, ఆర్ఐ అజయ్ కుమార్‌లు ఉత్తమ పురస్కార అవార్డులు అందచేయడం హర్షణీయమైన విషయం అని కొనియాడారు. అదే విధంగా పట్టణ విఆర్వో మండ్ల శ్రీనివాసులు, వీఆర్ఎ మెదబలిమి రమేష్‌లను కూడా అభినందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిద్దయ్య యాదవ్, రెవిన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యా యులు ఎస్‌కె సలీం బాషా అధ్యక్షతన మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో కందు కూరు డిప్యూటీ డిఇఓ పి.నరసింహారావు పాల్గొ ని మాట్లాడుతూ విద్యార్థులను బాగా చదివిస్తే సమాజంలో మీకు మీ కుటుంబానికి విలువ ఏర్పడుతుందని, విద్య ద్వారానే జ్ఞానం పొంద గలమని, ఆస్థి సంపాదించగలమని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి పివి రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విలువైనటువంటి పాఠ్యగ్రంథం ఉపాధ్యాయుడేనని తల్లిదండ్రులు నిరంతరం విద్యార్థులను ప్రోత్సహించి విలువలతో కూడిన జీవితాన్ని గడిపే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. చాకిచర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రాష్ట్ర జిల్లా స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వాయిల తిరుపతిరావు, ఎంపిటిసి రాజు, గ్రామ కాపులు, స్టాఫ్ సెక్రటరీ సుదర్శి భాస్కర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిభకు బహుమానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఎన్.ఆర్. & వి.ఎస్.ఆర్. బాలికోన్నత పాఠ శాలలో చదివి ఉన్నత విద్య చదువుతున్న పూర్వ విద్యార్థిని ఇనగంటి కావ్యహేమ కు బహు మానం దక్కింది. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన జాగర్లమూడి దశరధరామయ్య, పావని దంపతులు వారి తండ్రులు జాగర్లమూడి రాఘవయ్య , పెంట్యాల వీర బ్రహ్మయ్య గార్ల జ్ఞాపకార్థం ఈ సంవత్సరానికి 50 వేల రూపా య ఓలను అందజేశారు. ఈ నగదును భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం పిలుపు మేరకు పి4 పథకంలో భాగంగా ఈ ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి అధ్యక్షత వహించారు. కార్యక్ర మంలో కె.జె.ఆర్. కుమారి, యం.అరుణ కుమారి, షేక్ షర్మిల, షేక్ ఫర్జానా, కె.శ్రీనివాస్, టి.వెంకటేశ్వర్లు, వై.రజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి బాలుడి మృత్యువాత



బాపట్ల, మేజర్‌న్యూస్: అప్పటి దాకా తోటి పిల్లలతో ఆడుకుంటూ కనిపించిన బాబు ఒక్కసారిగా కనబడకుండా పోయాడు. బాపట్ల పట్టణంలోని దరివాదకొత్తపాలేనికి చెందిన బాలుడు పిట్టు సాయి(8) ఆడుకుంటూ బావిలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. సోమవారం సాయంత్రం ఇంటి దగ్గర పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఉన్న సాయి కొద్దిసేపటి తర్వాత, తల్లిదండ్రులకు కనిపించకపోవడంతో గ్రామస్థులతో కలిసి వెతికారు అనుమానం వచ్చిన స్థానికులు మంగళవారం తెల్లవారుజామున సమీపంలోని బావిలో చూడగా బాలుని మృతదేహం తేలుతూ కనిపించింది స్థానికుల సహాయంతో బాలుడి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తిరునాళ్లకు కమ్మవారిపాలెం టిడిపి ప్రభ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పలనాడు జిల్లా నూజెండ్ల మండలంలోని రవ్వారంలో ఫిబ్రవరి 1న కొండ గురునాథ స్వామి తిరునాళ్ల జరగనుంది. అందులో భాగంగా ముండ్లమూరు మండలంలోని కమ్మవారిపాలెం గ్రామం టిడిపి ఆధ్వర్యంలో ప్రభ ఏర్పాటు చేయనున్నారు. తెలుగు తమ్ముళ్లు భారీ విద్యుత్ తడిక ప్రభను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రవ్వారంలో తిరునాళ్లలో ప్రభను ఏర్పాటు చేసేందుకు తెలుగు యువత సన్నద్ధం అయ్యారు. జామాయిల్ కడ్డీలతో ప్రభను ఏర్పాటు చేస్తున్నారని 60శాతం పైగా పనులు పూర్తి అయినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా వేముల గ్రామ టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను కొండ గురవయ్య స్వామి తిరునాళ్లకు టిడిపి నాయకులు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

## గ్రానైట్ క్వారీలో కార్మికుడి మృతి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మల్లాయపాలెం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఒక గ్రానైట్ క్వారీలో వలస కార్మికుడిగా పనిచేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన రమేష్ కేవత్(48) నిద్రలోనే మృతి చెందాడు. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం సోమవారం క్వారీలో విధులు ముగించుకున్న అనంతరం క్వారీ సమీపంలో తాము నివాసం ఏర్పరచుకున్న గదులలో భోజనం అనంతరం నిద్రకు ఉపక్రమించారు. మంగళవార ఉదయం పనిలోకి వెళ్లేందుకు తోటి కార్మికులు రమేష్‌కేవత్‌ను నిద్ర లేపినా లేవకపోడంత, నోటి వెంట నురుగుకక్కుకొని చనిపోయి ఉండడం మృతుని బంధువులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు తనకు మూర్ఛవ్యాధి ఉందని గతంలో తమకు తెలియచేశారని, అందువలన కానీ, మరేదైనా విషపురుగు కరవడంతో మృతి చెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## క్రీడాదుస్తులు అందజేసిన సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల

సియస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులకు సుమారు 26వేల రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల అం దచేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ఉత్తమ స్థాయిలో రాణించాలని పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు యస్.యం.షరీఫ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఉత్తమ అధికారిగా ఎంపిడివో నరసింహారావు

కొల్లూరు, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్ శాఖలో అత్యుత్తమ సేవలందించిన కొల్లూరు ఎంపీడీవో నరసింహారావుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో పురస్కారం ప్రశంసా పత్రములను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీ వో నరసింహారావు మాట్లాడుతూ మండలంలోని మండల సిబ్బంది వివిధ గ్రా మాల్లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు లభించింది అన్నారు. అవార్డు ప్రశంస పత్రాలతో బాధ్యతలు పెరిగా యి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆశయాలకు అనుగు ణంగా మండలంలోని పంచాయతీల బలోపేతంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు, నిరంతరం గ్రామాలలో పర్యటిస్తూ చెత్త సంపద కేంద్రాలలో తడి చెత్త పొడి చెత్త తో పంచాయతీలకు ఆదాయం పెద్ద విధంగా పనిచేస్తున్నామన్నారు. మండల సిబ్బంది నిరంజన్, శ్రీలత, మహాలక్ష్మి, శశిధర్, మనోజ్ కుమార్, నవరంజని, కమ్మెల నాంచారమ్మలు అభినందనలు తెలిపారు.



## బ్యాంకులకు 5 రోజులు పని దినాలు కల్పించాలి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం బ్యాంకులలో వారానికి 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఇంకొల్లులో బ్యాంకు ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగులు వారానికి ఐదు రోజుల పనిభారం తగ్గుతుందని, చాలా భారత ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు ఇప్పటికే వారానికి ఐదు రోజుల పనిదినాన్ని అనుసరిస్తున్నాయని బ్యాంకులు కూడా దీనిని అనుసరించాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్ సాధన కోసం అన్ని బ్యాంకులు ఏకతాటిపై వచ్చి నిరసన ర్యాలి నిర్వహించాయి. ర్యాలీలో పి.డి.సి.సి బ్యాంక్ సూపర్వైజర్ షేక్ సుభాని, క్యాషియర్ పఠాన్ మాలిక్, ఇంకొల్లు ఎస్.బి.ఐ నుండి షేక్ సుభాని, వంకాయలపాటి శ్రీనివాసరావు, ఎస్.బి.ఐ టౌన్ బ్రాంచ్ నుండి జె.రాజశేఖర్, కరి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమైక్య కార్యాలయంలో ఈనారి శిక్షణ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు మహిళా సమైక్య కార్యాలయం నందు మంగళవారం ఏపిఎం మోహన్ రావు ఆధ్వర్యంలో ఈనారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్పి లకు డిజిటల్ పుస్తకాల నిర్వహణ మన డబ్బు మన లెక్కలు యాప్ వాడకం సంఘాల ఆర్థిక లావాదేవీల నమోదు మరియు జీవనోపాధుల మెరుగుదలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో మండలంలోని మహిళా సమైక్య సభ్యులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఎస్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసిన ఎమ్మార్వో

కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలంలోని అడుసు మల్లి గ్రామం వద్దగల మండల స్థాయి నిలువ కేంద్రం ఎం ఎల్ ఎస్ పాయింట్ ను కారంచేడు ఎమ్మార్వో నాగరాజు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బియ్యం నిత్యవసర సరుకుల నిల్వలను మరియు రికార్డులను పరిశీలించారు. నిలువ కేంద్రంలో నాణ్యత మరియు స్టాక్ లభ్యతను పరిశీలించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతు పశు వైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత పశు వైద్య శిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకొని తమ పశు వులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు మంగళవారం మండలంలోని మైనేని వారి పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, చాట్రగడ్డ సర్పంచ్ ఉయ్యూరు గంగాధరావు, కామరాజుగడ్డ టీడీపీ నాయకులు వాకా శ్రీనివాసరావు (వైస్ ), డాక్టర్ మీనాక్షి దేవి , డాక్టర్ సుష్మ లు ప్రారంభించారు. ఈ శిబిరానికి చాట్రగడ్డ,





కామరాజుగడ్డ, జంగాలపాలెం రైతులు తమ పశు వులు ని తీసుకుని వచ్చి వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ శిబిరం లో 49 పశు పోషకులుగాను మొత్తం 100 పైన పశువులకు 1000 కోళ్లకు డివర్మింగ్, మినరల్ మిక్చర్, లివర్ టానిక్ మందులు పంపిణీ చెయ్యటం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు జొన్న రామస్వామి, జొన్న వాసు, అద్దంకి బోసు ఆ గ్రామానికి చెందిన వంశీ, ఆషా, ఏ హెచ్ ఏ లు గోపాలమిత్ర లు, బాపూజీ, వర్ధన్, రత్నం, పాడి రైతులు పాల్గొన్నారు

## శనగలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: శనగలో సస్య రక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధ్యమని ఇంకొల్లు మండల వ్యవసా యాధికారిణి ఎన్.మేరమ్మ సూచించారు. ఇంకొల్లు, పావులూరు మరియు నక్కల పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆమె పాల్గొని రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు.



శనగలో వచ్చు ఎండు తెగులు, మొదలు కుళ్ళు తెగులు మరియు వేరుకుళ్ళు తెగుళ్లను గురించి రైతులకి వివరించారు. మూడు తెగుళ్ళు శనగపైకి ఆశించకుండా ఉండాలి అంటే ముందుగా ఆరోగ్యవంతమైన శనగ పైరు నుండి విత్తనమును సేకరించాల న్నారు. తెగులు ఎక్కు వగా ఉన్నప్పుడు పంట మార్పిడి పాటించాల న్నారు. భూమి శుద్ధి చేసుకునేందుకు ట్రైకో డెర్మా విరిడి 4 కేజీలను 90 కేజీల పశువుల ఎరువు మరియు 10 కేజీల వేప చెక్క కలుపు కొని నీడలో గోనె పట్టాలు కప్పి పది పదిహేను రోజులు ఉదయం సాయంత్రం నీరు చిలకరిస్తూ ఉన్నట్లయితే 10 నుండి 15 రోజులకి ఆకుపచ్చ నాచు లాగా ట్రైకోడెర్మా విరిడి సిలింద్రము వృద్ధి చెందుతుందని దీనిని ఒక ఎకరం పైరులో వేసుకున్నట్లయితే శనగలో వచ్చు తెగులు వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగుళ్లను సమర్థవం తంగా నివారించుకోవచ్చని సూచించారు. కార్య క్రమంలో పావులూరు సర్పంచ్ లుథియమ్మ, పావులూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, ధీరజ్, పావులూరు నక్కలపాలెం రైతులు నక్కల శ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు.



## 14వ వార్డు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక సంఘమునకు చెందిన మాణిక్యమ్మ చాకలి చెరువు చెట్లు అధికంగా పెరిగి ఉండటం, పరిసర ప్రాంతం దయనీయ స్థితిలో ఉండటం తో పాములు తదితర ప్రమాదకర జీవులు నివాస ప్రాంతా ల్లోకి వస్తున్నాయని ప్రజలు శాసన సభ్యులకు ఇటీవల స్వర్ణాంధ్ర స్వచ్ఛందరులో ఫిర్యాదు చేశారు. సమస్య విష యమై శాసనసభ్యులు తక్షణ చర్యలు చేపట్టాలని కమిష నర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కమి షనర్ సంబంధిత మాణిక్యమ్మ చాకలి చెరువు పరిసర ప్రా ంతా న్ని మంగళవారం శుభ్రం చేయించారు. ప్రస్తుతం ఆ ప్రాం తం శుభ్రంగా, సురక్షితంగా ఉందని అధికారులు తెలిపారు.

## బీసీ రుణాల మంజూరులో నిర్లక్ష్యం: కేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్రంలో బిసి రుణాలను మంజూరు చేయడంలో నిర్లక్ష్యం తగదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో మంగళ వారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్దపీటం వేస్తామన్న కూటమి ప్రభుత్వం ఆచరణలో పెట్టాలన్నారు. బీసీల సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధిగా ఉన్నామన్న మాటలను ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు నిలబెట్టుకోమన్నారు. బీసీ రుణా లు మంజూరు చేస్తున్నామని గత సంవత్సరం ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం ఏ ఒక్కరికి వారి ఖాతాలో రాయితీ రుణాల మొత్తం వేయడంలో విఫలమైందన్నారు. తక్షణమే ఆ రుణాలను మంజూరు చేయాలన్నారు. బీసీ మహిళలను చేతి వృత్తిదారులుగా అభివృద్ధి చేయడానికి శిక్షణ తరగతులను నిర్వహించడం అభినందనీయమన్నారు. అయితే వారికి ఇస్తామ న్న కుట్టుమిషన్లు వెంటనే మంజూరు చేయాల న్నారు. ఆదరణ ఫేస్ త్రీ రుణాలను త్వరితగతిన మంజూరు చేసి లబ్ధిదారులకు ఆయా పరికరాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎల్ మోహన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా నాయకులు చేజర్ల సతీష్, మారం రవికుమార్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, కంకణాల రాంబాబు, గవిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పోతినవారిపాలెంలో పొలం పిలుస్తుంది

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామంలో ఏవో నాగరాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో మెలకువలను వివరించారు. కొత్త రకమైన సెనగ బీబీజు+ 857 పంటను పరిశీలించి రైతులకు ఎరువుల యాజమాన్యం చేదపీడల నివారణ పై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా అల్లాడి రవికుమార్

బాపట్ల, మేజర్‌న్యూస్: యోగ గురు అల్లాడి రవికుమార్‌కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్, డాక్టర్ వినోద్ కుమార్ వి చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగినది. గత 30 సంవత్సరాలుగా పట్టణము పరిసర పల్లెలందు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తూ బిపి షుగర్ లాంటి వ్యాధుల నివారణకు అవగాహన సదస్సులు నిర్వహించుట జరుగుచున్నది యోగ



కార్యక్రమాలను నిర్వహిస్తూ సంపూర్ణ ఆరోగ్య సమాజ స్థాపన కొరకు కృషి చేస్తున్నారు.



## చెరువు గ్రామంలో రీసర్వే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని చెరువు గ్రామంలో మంగళవారం జరుగుతున్నటువంటి రీ సర్వే కార్యక్రమమును బాపట్ల తహశీల్దారు షేక్ షలీమా పరిశీలించడం జరిగినది రి సర్వే జరుగుతున్న అన్ని గ్రామా లలో గ్రామ సర్వేయర్లు మరి గ్రామ రెవిన్యూ అధికారులు ముందుగానే రైతులకు 14, 15 నోటీసులు ఇచ్చి వారి హక్కు పత్రములుతో సర్వేకు హాజరు అయ్యేవిధముగా చూ డవలెనని ఆదేశించారు ఈ రీ సర్వే జరిగేటప్పుడు ఎలాంటి అవాంతరాలు జరగకుండా సిబ్బంది చూసుకోవాలని, వారి ని సమన్వయంతో రీ సర్వ పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఫిబ్రవరి 2న బుద్ధినితో నా ప్రయాణం నాటక ప్రదర్శన



రేపల్లె, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం సాయంత్రం 6:30 గంటలకు బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని ఎంసీఏ హాల్ నందు ప్రదర్శించనున్న బుద్ధినితో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృశ్య రూపకం ను ప్రతి ఒక్కరూ తిలకించాలని న్యాయవాదులు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు దారం సాంబశివరావు ది ఆదిఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ కార్యదర్శి దోవా రమేష్ రాంజీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రేపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ఆలూరి భిక్షాలు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె ప్రాంతానికి చెందిన ప్రముఖ బౌద్ధ రచయిత బొర్రా గోవర్ధన్ మాస్టర్ సహకారంతో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె వారి సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే బుద్ధుని తో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలుగు నాటకం ను ఉచితముగా ప్రదర్శించుచున్నామన్నారు. ఈకార్యక్రమంలో బేతపూడి భాస్కరరావు కూచిపూడి రవీంద్ర కనపర్తి రవికిరణ్ బేతపూడి వెంకటేశ్వరరావు రెబ్బా కోదండరాం చెరుకూరి లక్ష్మణరావు కర్రా బాబురావు నలుకుర్తి శశి కుమార్ నీలా రాజ్ కుమార్ చందోలు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరానికి విశేషస్పందన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రా వారిపాలెం గ్రామంలో శ్రీసత్యసాయి సేవా సమితి, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి ప్రారంభించగా మండల పశువైద్యాధికారి అన్సారీ పాల్గొని 354 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో పాల్గొన్న రైతులు, గ్రామస్తులకు ప్రేమతరు పథకం కింద సత్యసాయి సేవా సమితి జామ మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి,బాపట్ల జిల్లా గ్రామ సేవల విభాగం ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు, సమితి సమన్వయకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## జంపని ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

వేమురు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని పీఎంశ్రీ జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవము,10 వతరగతి విద్యార్థులకు ఫేర్ వెల్ పార్టీ మంగళవారం నిర్వహించారు. పట్టుదల తో చదివి ఉన్నత విలువలు కలిగిన పౌరులు గా ఎదగాలని సెల్ ఫోన్, టీవీ,, సినిమా,లకు ఈరెండు నెలలు దూరముగా ఉండి చదువు పై శ్రద్ధ పెట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బదరి నారాయణ సూచించారు. తరువాత స్కూల్ వార్షికోత్సవ సభ జరిగినది. విద్యార్థులు వివిధ అంశములు మాద కద్రా వ్యాలు,నేషనల్ ఇంటి గ్రి టీ, మొదలయి న అంశములపై నాటికలు వేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు,నృత్యములు చేశారు. డ్రిల్ మాస్టర్ రాంబాబు వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్,ట్రోఫీ లు అందచేశారు. టీచర్స్ శాంతి శ్రీ, భాగ్యమ్మ,మధుమయి, అనిత,మెస్సి రాణి,సత్యవతి పాల్గొన్నారు. ఎస్ఎంసి ఛైర్మన్ విజయబాబు,సభ్యులు,గ్రామస్తులు, తలిదండ్రులు పాల్గొన్నారు.

## కారంచేడు మండల వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కారంచేడు, మేజర్‌న్యూస్: యునైటెడ్ ఫారం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపుమేరకు కారంచేడు మండల వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె నిర్వహించారు. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్ వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. మండలం వ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో ఖాతాదారులు అవస్థలు పడ్డారు.

## చీరాలలో బ్యాంకు ఉద్యోగుల నిరసన ర్యాలీ




చీరాల, మేజర్‌న్యూస్: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బాపట్ల జిల్లా చీరాలలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు స్టేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ సహా ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగులుఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సం దర్భ ంగా ప్రభుత్వ బ్యాంకులను పూర్తిగా మూసివేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానా లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బ్యాంక్ ఉద్యోగులు తమ డిమాండ్లను వినిపిం చారు. బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించిఉద్యమంలో భాగస్వామ్యమైంది. ఈ సందర్భంగా బ్యాంక్ ఉద్యోగులు మాట్లా డుతూ, కేంద్ర ప్రభుత్వం వెం టనే స్పందించి బ్యాంక్ ఉద్యోగులకు వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలుగా ప్రకటిం చాలని డిమా ండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను కాలరా స్తున్న నిర్ణయాలను ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగు తుందనిబ్యాంక్ ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ సమ్మె కారణంగా పట్టణంలోని ప్రభుత్వ బ్యాంకు ల్లో లావాదేవీలు నిలిచిపోయి వినియోగదా రులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

## ఘనంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవం




కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలి వారి పాలెం జడ్పీ హైస్కూల్ నందు మంగళవారం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో గణితంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి అలెగ్జాండర్ పరీక్ష సామాగ్రిని అందించారు. మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అనంతరం ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన సత్యనారాయణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదపులివర్రు, సూరేపల్లిలో పొలం పిలుస్తోంది



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెదపులివర్రు , సూరేపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి మాట్లాడుతూ మొక్క జొన్న పంటలో ఆశించు పురుగులు, తెగుళ్ళను గురించి వివరించారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం కలుగజేసే కత్తెర పురుగు గురించి క్లుప్తంగా వివరించారు. కత్తెర పురుగు ను లార్వా దశలోనే గుర్తించడం ద్వారా దాని వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చన్నారు. లార్వా దశలో తల మీద తిరగబడిన వై ఆకారంలో మచ్చ ఉంటుందని దీని ద్వారా పొగాకు లద్దె పురుగు నుంచి దీన్ని వేరు చేసి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంట్ర నిలిప్రోల్ 75 మి.లీ ఎకరాకు మరియు ఇమా మెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా యకరాకు 140 లీటర్ల నీటికి కలుపుకుని పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)వారి ఆధ్వర్యంలో కత్తెర పురుగు జీవిత చరిత్ర, లక్షణాలు, నష్టనివారణ చర్యలు వంటి సమాచారం ఉన్న కరపత్రాలను రైతులకు అందించారు. అనంతరం మొక్కజొన్న క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి,ఏఈఓ లక్ష్మీ ప్రసన్న,వివిఎ నఫీసా మరియు రైతులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై మొబైల్ ప్రచారం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాలల అభివృద్ధికి ,రక్షణకు,వారి ఉజ్వల భవిషత్ కు బాల్య వివాహాలు ఆటంకం అని ఎస్ ఎఫ్ ఐ ఆర్ డి సంస్థ డైరెక్టర్ కె.రవి ప్రదీప్ అన్నారు. బాల్య వివాహ రహిత బాపట్ల జిల్లాగా చేయడం కోసం జె ఆర్ సి న్యూ ఢిల్లీ సహకారంతో ఎస్ ఎఫ్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై కర్లపాలెం, బుద్దాం గ్రామాలలో మొబైల్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ప్రదీప్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా మార్చేందుకు మహిళాభివృద్ధి సంస్థ, శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లా లోని పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.కిశోర్, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ లైబ్రేరియన్‌గా రమణమ్మకు ప్రశంసాపత్రం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గ్రంథాలయ అధికారిణి టివి రమణమ్మ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గ్రంథాలయ అధికారి గా విద్యార్థులకు, పలు సూచనలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సెల్ ఫోన్ విడిచి పుస్తకాలు చదివితే ఎంత ఉపయోగమో అను నిత్యం విద్యార్థులకు, యువతకు గ్రంథాలయ వారోత్స వాల లో నే కాక ప్రతి రోజు ఎన్నో నూతన ఆలోచనలతో విద్యార్థులకు పుస్తకాలు చదివితే దేనినైనా సాధించవచ్చు అనేలా వారికి స్ఫూర్తి నింపారు. గ్రంథాలయం లో విశేష సేవలందించినందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదస్తులకు రెడ్ క్రాస్ ఆదరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతురుపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదస్తులకు సాయన నరసింహారావు కుటుంబానికి కర్లపాలెం రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూతనిచ్చారు . రెడ్ క్రాస్ తరఫునుంచి వంట సామాగ్రి కిట్టును,బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో దుస్తులను , నిత్యవసర సరుకులు కందిపప్పు, చింతపండు, సబ్బులు, కొబ్బరి నూనె, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు, వైస్ చైర్మన్ మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి బుర్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌కు చిరు కానుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మజీద్ సెంటర్ లోని అంగన్వాడీ కేంద్రంకు, చిన్నారులకు తన మనవరాలు తన్విత చేతుల మీదగా మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత రిపబ్లిక్ సందర్భంగా చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, కార్యకర్త దేవకృప,దేవరకొండ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమ బస్సుయాత్ర కరపత్రం ఆవిష్కరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉభయ తెలుగు రాష్ట్రాలలో మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా....హైదరాబాద్ టు అమరావతి బస్సు యాత్ర కరపత్రం ఆవిష్కరణ మంగళవారం జరిగింది. ఫిబ్రవరి 1 న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మరో గ్రంథాల ఉద్యమం లో భాగంగా హైదరాబాద్ టు అమరావతి బస్సు యాత్ర ప్రారంభం కానున్నదని పీపుల్ లైబ్రరీ నిర్వాహకులు మన్నం త్రిమూర్తులు అన్నారు. ఈ బస్సు యాత్ర హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రారంభమై తెలంగాణ మరియు ఆంధ్రాలోని కొన్ని జిల్లాలను కవర్ చేస్తూ, పుస్తక పఠనం గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేస్తూ ఆంధ్రలోని నాగార్జున యూనివర్సిటీలో ఫిబ్రవరి 3న ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. పుస్తక పఠనం కొరవడి నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో అవకాశాలు కోల్పోతున్నారని, ఎక్కువ శాతం మానవీయ విలువలకు దూరమై మనుషులు మృగాలుగా మారుతున్నారని, ప్రతి గ్రామంలో పట్టణంలో ప్రతి విద్యాలయంలో లైబ్రరీలు ఏర్పాటు చేసుకునేందుకు సమిష్టి కృషి అవసరమని మరో గ్రంథాల ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని త్రిమూర్తులు పిలుపునిచ్చారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో గ్రంథాలయ ఉద్యమం ప్రముఖ పాత్ర వహించినదని, నాడు సాహిత్య విప్లవ రచనలతో ప్రజా చైతన్యంతో స్వాతంత్రం లభించిందని, పుస్తక పఠనంతో ప్రతి విద్యార్థి లక్ష్యానికి చేరువ కావచ్చునని, మానవుడు సృష్టించిన అద్భుతాలలో పుస్తకాలు మహత్తరమైనవని అన్నారు. అద్దంకిలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణ స్థలమునకు పోరాడిన త్రిమూర్తులు అభినందనీయుడని చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకర్ దత్తు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, మల్లాది శ్రీనివాసరావు, తాళ్లూరు బాబురావు, లెక్చరర్స్ జ్యోతి రమేష్ బాబు, డాక్టర్ ఆనంద్, బుజ్జిబాబు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, సాంబశివరావు, కే రఘు చందు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో ఘనంగా వీడ్కోలు, వార్షికోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఫంక్షన్‌తో పాటు వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు.మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ పాఠశాల నుంచి మొత్తం 146 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు, మార్గదర్శకత అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మార్వో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో చంద్రశేఖర నాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు నమోదైన, తొలగించిన, సవరించిన ఓటర్ల వివరాలను ఆయన రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు.బూత్‌ల వారీగా కొత్త ఓటర్లను చేర్చడంతో పాటు బూత్ లెవెల్ ఆఫీసర్లు, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు సమన్వయంతో పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, వేటపాలెం ఎమ్మార్వో గీతారాణి, చీరాల మున్సిపల్ కమిషనర్ డానియల్ పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు డాక్టర్ మార్కండేయులు, తెలుగుదేశం పార్టీకి చెందిన కీర్తి ప్రసాద్, వైయస్సార్‌సీపీకి చెందిన యాతం మేరి బాబు, బీఎస్పీ పార్టీకి చెందిన భగత్ సింగ్, బీజేపీ పార్టీకి చెందిన పింజుల భరణిరావు, సీపీఎం పార్టీకి చెందిన నలతోటి బాబురావు పాల్గొన్నారు. అలాగే మున్సి ప ల్, ఎండిఓ, ఎంఆర్ఓ కార్యాలయ ప్రతినిధులు హాజరయ్యారు.

## అద్దంకి పట్టణంలో ప్రత్యేక శానిటేషన్



అద్దంకి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర "కార్యక్రమం లో భాగంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి పట్టణాన్ని స్వచ్ఛ అద్దంకి గా తీర్చి దిద్దడానికి స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టిసారించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అద్దంకి లోనీ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని సంకల్పించారు. ఇందుకోసం అద్దంకి మున్సిపల్ కమీషనర్ రవీంద్ర సహాయ సహకారములతో కొంతమంది ప్రత్యేక వర్కర్స్ బృందం ఏర్పాటు చేసినట్లు కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు తెలిపారు. అద్దంకి పట్టణం లోని 1 వ వార్డ్ నుండి 20 వ వార్డ్ వరకు ఈ డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమం మంగళవారం ఉదయం నుండి ప్రారంభమయ్యాయి. ఒకటో వార్డ్ మౌలాలి నగర్ లో మురుగు కాలవలు క్లీనింగ్ మొదలుపెట్టారు. ప్రజలు కూడా వారి గృహాలనుండి వచ్చే వ్యర్థ పదార్థాలను విధిగా పారిశుధ్య కార్మికులకు అందించాలే తప్ప ఎక్కడ పడితే అక్కడ పడవేయరాదన్నారు. ఆ వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ వ్యవస్థ కు ఆటంకం కలిగించేవిగా మారుతున్నాయనీ అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను కూడా ప్రతి ఇంటికి తెలియజేస్తూ ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న లక్ష్మి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, సానిటరీ ఇన్స్పెక్టర్, మరియు సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రి లు ఉన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో అజయ్‌బాబుకు సన్మానం




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఉత్తమ ఎం ఈ ఓ గా ఎంపికైన చిన్నగంజాం విద్యాధికారి బొల్లి ముంత అజయ్ బాబుకు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం మంగళవారం స్థానిక మండల రిసోర్స్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ ఆడిట్ కమిటీ సభ్యుడు సిద్ధం పాపారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిద్ధం పాపారావు, జన విజ్ఞాన వేదిక మాజీ కార్యదర్శి రామారావు, కుటుంబ సంక్షేమ కార్యదర్శి ప్రసాద్, రిటైర్డ్ ఎంఈఓ సుబ్బయ్య, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు సిహెచ్ వెంకట్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పర్వత రెడ్డి సరళ, ముక్కు విజయ కుమారి, ఎస్. నరసింహారావు, మురళి ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు బహుమానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఎన్.ఆర్. & వి.ఎస్.ఆర్. బాలికోన్నత పాఠశాలలో చదివి ఉన్నత విద్య చదువుతున్న పూర్వ విద్యార్థిని ఇనగంటి కావ్యహేమ కు బహుమానం దక్కింది. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన జాగర్లమూడి దశరథరామయ్య, పావని దంపతులు వారి తండ్రులు జాగర్లమూడి రాఘవయ్య , పెంట్యాల వీర బ్రహ్మయ్య గార్ల జ్ఞాపకార్థం ఈ సంవత్సరానికి 50 వేల రూపాయ ఓలను అందజేశారు. ఈ నగదును భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం పిలుపు మేరకు పి4 పథకంలో భాగంగా ఈ ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి అధ్యక్షత వహించారు. కార్యక్ర మంలో కె.జె.ఆర్. కుమారి, యం.అరుణ కుమారి, షేక్ షర్మిల, షేక్ ఫర్జానా, కె.శ్రీనివాస్, టి.వెంకటేశ్వర్లు, వై.రజనీదేవి తదితరులు పాల్గొన్నారు.




## పంట నమోదు ఫిబ్రవరి 20లోగా చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులందరూ కూడా ఫిబ్రవరి 20వ తారీకు లోపు నమోదు చేసుకొని ఈకేవైసీ కూడా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు తెలిపారు.మంగళవారం మండల పరిధిలోని గుడికాయలంక,పిరాట్లంక పంచాయతీలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అలాగే ప్రతి ఒక్క రైతు కూడా ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు ఐడిని పొందాలని ఎవరైనా రైతులు ఇంకా యూనిక్ ఐడి పొందని యెడల గ్రామ సచివాలయంలో లేదా ఆర్ఎస్కే లలో రైతు సేవ సహాయకుల్ని సంప్రదించాలని తెలిపారు రైతుకు సంబంధించిన విశిష్ట సంఖ్య లేనియెడల ప్రభుత్వం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలకు అనర్హులవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకుల ఒకరోజు సమ్మె విజయవంతం

బాపట్ల, మేజర్‌న్యూస్: బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన ఒకరోజు దేశవ్యాప్త సమ్మె మంగళవారం విజయవంతంగా ముగిసింది. బ్యాంకు సిబ్బంది ఎప్పటినుంచో అడుగుతున్న ప్రధానమైన డిమాండ్ ఐదు రోజులు పని దినాలు మాత్రమే కొనసాగించాలని, శని ఆది వారాలు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు బ్యాంకుల ఎదుట నిరసన చేపట్టారు,అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం వలన దేశ వ్యాప్తంగా బ్యాంకు సేవలు స్తంభించి పోయాయి. ఇప్పటికే గత 3 రోజులుగా బ్యాంకు సెలవులతో ఇబ్బందులు పడిన ప్రజలు మంగళవారం కూడా సెలవు కావడంతో మరింత ఇబ్బందులు గురయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా ఈ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం కోరారు. ఈ నిరసనలు పలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 29న మండల సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సంబంధిత ఆయా శాఖ అధికారులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.



## గ్రావెల్ లారీలు అడ్డుకున్న గ్రామస్తులు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: అనంతవరం గ్రామంలో హెవీ లోడ్ తో వెళ్తున్న గ్రావెల్ లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు,తాతపూడి, సురవరపల్లి, అనంతవరం, మీదగా తిమ్మరాజుపాలెం వెళుతున్న లారీలు మా ఇల్లు మధ్యగ వెళ్లడం వలన ఇళ్లల్లో ఉన్న సామానులు కింద పడుతున్నాయని, గోడలు దెబ్బతింటున్నాయని, చిన్నపిల్లలు రోడ్లమీద తిరుగుతా ఉంటారు ప్రమాదం అని ఎన్ని సార్లు చెప్పిన వినకపోవటంతో ఆగ్రహించిన గ్రామస్తులు లారీలను నిలిపివేసి నిరసనకు దిగారు. దీంతో లారీ డ్రైవర్లు మరో వైపుకు తీసుకువెళ్ళారు.

# పామూరు వైన్‌షాపుల్లో దోపిడీ

## బాటిల్‌పై రూ.20లు అదనపు వసూళ్లు
## ప్రతిరోజు వేలాది రూపాయల అక్రమార్జన
## తనిఖీలు లేకపోవడంతో పెరిగిన దందా
## తెలిసినా పట్టించుకోని సంబంధిత ఎక్సైజ్ అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరులో వైన్ షాపుల దోపిడి బహిరంగంగానే కొనసాగుతోంది. వైన్ షాపుల నిర్వాహకులు బాటిల్‌పై రూ.20లు వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బులు గుంజుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్ణయించిన ధరలకు మించి అదనపు వసూళ్లు చేస్తూ సామాన్య ప్రజల జేబులపై భారం తీవ్రమవుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి వైన్ షాప్ వద్ద ధరల వివరాలను రేటు పట్టీల రూపంలో స్పష్టంగా ప్రదర్శిం చాల్సి ఉండగా మండల పరిధిలోని షాపుల్లో అవి కనిపించకపోవడం గమనార్హం. రేటు పట్టీలు లేకపోవడాన్ని అవకాశంగా మలచుకున్న నిర్వాహకులు ఒకే రేటు అన్న పేరుతో ప్రతి బాటిల్‌పై రూ.20లు అదనంగా వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ధరలపై వినియోగదారులు ప్రశ్నిస్తే ఇక్కడ ఇదే రేటు కావాలంటే తీసుకో లేదంటే వద్దు అనే ధోరణిలో మాట్లాడుతున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారుల మౌనంపై అసంతృప్తి నెలకొంది.



# అంతర్జాతీయ సదస్సులో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధనా ప్రతిభ

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ సదస్సులో తమ పరిశోధనా పత్రాన్ని ప్రజెంట్ చేసి కళాశాలకు గౌరవం తెచ్చారు. మోటావర్స్ 5.0సుస్థిర తయారీపై నిర్వహించిన ఈ సదస్సును ఒడిశా రాష్ట్రం గునుపూర్‌లోని గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించింది. విద్యార్థులు సమర్పించిన పరిశోధనా పత్రం మెషిన్ లెర్నింగ్ ఆధారిత లోడ్ డిఫ్లెక్షన్ విశ్లేషణ– సింప్లీ సపోర్టెడ్ బీమ్‌పై లీనియర్ రిగ్రెషన్ వినియోగం అనే అంశంపై ఉంది. ఈ పరిశోధనా పత్ర రూపకల్పనలో ఎస్.ఆయేషా సిద్ధికా, బి.ఉషారాణి మెకానికల్‌ఇంజనీరింగ్ విభాగానికి చెందినవారు కాగా కె.అమృత, జి.మోజస్ కృపాకర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరిశోధనకు కళాశాల ఆర్ అండ్ బి విభాగం అధ్యాపకులు డా.ఎం.లక్ష్మణ్‌రావు, డా.కె.సింగయ్య, కె.కోటయ్య మార్గదర్శకత్వం వహించారు. కరస్పాండెంట్ డా.కె.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన ప్రదర్శించడం గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

# రాజకీయ వ్యాఖ్యాత కృష్ణమూర్తికి జర్నలిస్టుల నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిష్పక్ష రాజకీయ వ్యాఖ్యలకు నిదర్శనంగా నిలిచిన అరుదైన రాజకీయ వ్యాఖ్యాత దాసు కృష్ణమూర్తి అని పలు వురు జర్నలిస్టులు పేర్కొ న్నారు. ఇటీవల మరణించిన ప్రముఖ పాత్రికేయుడు దాసు కృష్ణమూర్తి సంస్మరణ సభ కార్యక్రమం డెమోక్రటిక్ జర్నలిస్టు ఫోరం ఆధ్వకంమంలో ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. జర్నలిస్టులో కృష్ణమూర్తి ప్రయణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ హాస్పిటల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చాపల వంశీకృష్ణ దంపతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ ఎముకలు, కీళ్లు, నరములు, కీళ్ల మార్పిడి, యాక్సిడెంట్ వెన్నెముక శస్త్ర చికిత్సా నిపుణులు, ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ, సీనియర్ గర్భకోశ ప్రసూతి వైద్య నిపుణులు, హైరిస్క్ ప్రెగ్నన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారిలు ముఖ్య అతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ చాపల వంశీ కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, పౌరుల కర్తవ్యాలు, దేశాభివృద్ధిలో యువత పాత్ర గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్, ఫ్యామిలీ ఫీజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దోనె సృజన్, న్యూరో డాక్టర్ వలి బాబు, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ నరహరి వెంకట సుస్మిత, అనస్థీషియా, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ముప్పరాజు దీప్తి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, డెంటల్ కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ, ఫీజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కిన ఏడుకొండలు, సిబ్బంది, స్థానిక సత్యనారాయణ పురం ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలు దేశంపై ప్రేమను, ఐక్యతను మరింత బలపరిచాయని వారు పేర్కొన్నారు.




# పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలి

## ఒంగోలు, ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని దేవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఉపవిద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వరరావు,, చీమకుర్తి మండల విద్యాశాఖాధికారి శివాజీ హాజరై మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళికను చక్కగా ఉపయోగించుకోవాలని, రాబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చు విధంగా కృషిచేయాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతిరోజూ పాఠశాలకు హాజరు ఆగినట్లు చూడాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి శివాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉన్న విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.శిరీషారాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మద్దులూరు కొండెపి ఆర్‌అండ్‌బి రోడ్డు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతలపాడు నుండి మద్దులూరు వరకు గల ఆర్ అండ్ బి రహదారి బాగా దెబ్బతినడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. రాత్రి వేళ్లలో దెబ్బ తిన్న ఈ రహదారిలో వాహనదారులకు ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. ముంతా తుఫానులో మాచవరం గ్రామ సమీపంలో రహదారి బాగా దెబ్బ తినడంతో ఆర్ అండ్ బి శాఖ వారు తాత్కాలికంగా తారుకు బదులు గ్రావెల్ రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆయా రోడ్డు మరలా యధాస్థితికి చేరుకుంటున్నది. ముంతా తుఫాన్ వల్ల మాచవరం సమీపంలో ఇనగలేరు వాగు వద్ద రోడ్డు కోసుకుపోయి కొద్ది రోజులు ఆయా గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్తులు ఆందోళన మేరకు ఆర్ అండ్ బి శాఖ వారు తాత్కాలికంగా తూములు వేసి పైన మెటల్ రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ రహదారి మరల దెబ్బతింటున్నది. ఆర్ అండ్ బి శాఖ వారు పర్మినెంట్ తూములు వేసి తారు రోడ్డు ఏర్పాటు చేయాలని మద్దులూరు, మాచవరం గ్రామస్తులు కోరుతున్నారు. మాచవరం రహదారిలో ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పరాని పరిస్థితిగా ఏర్పడింది. ఇకనైనా ఆర్ అండ్ బి శాఖ వారు స్పందించి దెబ్బతిన్న సంతనూతలపాడు – మద్దులూరు వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాలు నివారించవల్సిందిగా వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# బ్యాంకర్లపై వివక్ష తగదు

## ఒంగోలులో బ్యాంకు యూనియన్ల ఉమ్మడి వేదిక బైక్ ర్యాలీ
## ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్






ఒంగోలు, మేజర్‌న్యూస్: పెండింగ్ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యుఎఫ్ బియు) ఆధ్వర్యంలో ఒంగోలులో బైక్ ర్యాలీ చేపట్టారు. ముఖ్యంగా ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జెడ్పీ కార్యాలయం నుండి మొదలైన బైక్ ర్యాలీ నెల్లూరు బస్టాండ్ మీదగా చర్చి సెంటర్, పాత మార్కెట్‌తో పాటు పలు ప్రధాన రహదారుల గుండా నెల్లూరు బస్టాండ్ వద్ద ఉన్న యూనియన్ బ్యాంకు వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సభలో యుఎఫ్‌బియు నాయకులు రాజీవ్ రతన్ దేవ్ మాట్లాడుతూ ఐదు రోజులు పని దినాలు బ్యాంకు ఉద్యోగులకు ఎంత అవసరమో వివరించారు. ఖచ్చితంగా మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, క్లరికల్ యూనియన్ నాయకులు సుధాకర్‌రావు, కెనరా బ్యాంకు ఆఫీసర్స్ లీడర్లు కిషోర్‌రెడ్డి, శ్రీధర్, ఉమాశంకర్, బ్రహ్మనాయుడు, ఏడుకొండలు, హసన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ట్రెడ్ యూనియన్ నాయకులు మద్దతు తెలియజేశారు. సిఐటియు నాయకులు రమేష్, శ్రీనివాసరావు, ఎల్ఐసి లీడర్లు శ్రీనివాస్, ఐఏటియుసి నాయకులు వెంకటేశ్వరరావు, విశ్రాంతి ఉద్యోగులు రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవానందరెడ్డితో అధికారుల సంఘం అధ్యక్షులు రాజారావు భేటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమర్ధతకు నెలవైన డాక్టర్ డి.దేవానందరెడ్డి కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం సెక్రటరీగా స్కూల్ పిల్లలతో మమేకమైన వారికి విద్యా బుద్ధులు ఎలా లభిస్తున్నా అనే అంశం, లక్ష్య సాధనలో తీసుకుంటున్న కృషి, చొరవ అమోఘమని గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు అన్నారు. మంగళవారం విజయవాడ సమగ్ర సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర కార్యాలయంలో మార్యాదపూర్వంగా రాజారావు కలిశారు. డాక్టర్ దేవానంద రెడ్డి సమర్ధతకు, చొరవకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.